క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

పెగడపల్లి: ఇందిరమ్మ ఇళ్లకు మండలంలోని నంచర్లలో అధికారులు సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు నిధుల కొరత లేదని, త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. ఏఎంసీ చైర్మన్ రాములు గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన ఉండాలి



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

మెట్‌పల్లిరూరల్: హెచ్ఐవీపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ అన్నారు. మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ హెల్త్‌సబ్ సెంటర్‌లో హెచ్ఐవీ,టీబీ,హెపటైటీస్‌పై అవగాహన కల్పించారు. పలువురు అనుమానిత రోగులకు పరీక్షలు నిర్వహించారు.అ నంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు.హెచ్ఐవీ ఉన్నట్లు నిర్ధారణ అయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అలాగే వారికి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి,ఎంఎల్‌హెచ్‌పీ వైద్యురాలు కృష్ణవేణి,సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో బడిబాట



అడ్మిషన్ల కోసం ఇంటింటికి వెళ్లిన టీచర్లు

రాయికల్: పట్టణంతో పాటు మండలంలోని భూపతిపూర్, వీరాపూర్, ఇటిక్యాల గ్రామాల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో రాఘవులు పాల్గొన్నారు.

బుగ్గారం: ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో బడిబాట నిర్వహించారు. దీనిలో భాగంగా బీర్‌సాని గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సీఆర్‌పీ పురుషోత్తం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

కోరుట్ల రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీడీవో ఓదెల రామకృష్ణ అన్నారు. మండలంలోని నాగుపేట, గుంలాపూర్, పైడిమడుగు, కల్లూర్ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ స్కూల్, మాదాపూర్, కల్లూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఈవో గంగుల నరేశంతో కలిసి విద్యార్థులకు సోమవారం యూనిఫామ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్, హెచ్ఎం నరహరి, ఐకేపీ ఏపీఎం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: ఉమ్మడి మేడిపల్లి మండల వ్యాప్తంగా ఉన్న 2483 మంది విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేయనున్నట్లు మండల ప్రజాపరిషత్ అధికారి పద్మజ తెలిపారు. సోమవారం కట్లకుంట పాఠశాలలో యూనిఫామ్స్ పంపిణీ చేశారు. 1117 మంది విద్యార్థుల యూనిఫామ్స్ పాఠశాలలకు పంపినట్లు తెలిపారు. పాఠశాల ప్రారంభం రోజు విద్యార్థులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో నీరజ, విద్యాధికారి ఆకుల లక్ష్మినర్సయ్య. ఏపీఎం అశోక్, సీసీలు, హెచ్‌ఎంలు అశోక్, ప్రమోద్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రైల్వే వంతెన రోడ్డు

- తరచూ ప్రమాదాలు
- కానరాని సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు
- ఏర్పాటు చేయాలంటున్న ప్రయాణికులు



ప్రమాదకరంగా ఉన్న మూల మలుపు

కోరుట్ల రూరల్: కోరుట్ల పట్టణం నుంచి అయిలాపూర్ వెళ్లే రోడ్డు రైల్వే వంతెన వద్ద ఉన్న మలుపు వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రైల్వే ట్రాక్ పై వేసిన వంతెన రోడ్డుకు దూరంగా ఉండటంతో రోడ్డును కలిపేందుకు రెండు వైపులా పెద్ద మలుపులు ఏర్పాటు చేశారు. ఈ మలుపులు తరచూ ప్రమాదాలకు దారితీస్తున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. మలుపు వద్ద ఎలాంటి సూచిక బోర్డులు కాని, స్పీడు బ్రేకర్లు కాని ఏర్పాటు చేయలేదు. దీంతో పలు వాహనాలు వేగంగా వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నాయి. గత ఏడాది ఓ ఆటో, కారు ఢీకొని అయిలాపూర్‌కు చెందిన వ్యక్తి తీవ్రంగా గాయపడి ఓ కాలు కోల్పోయాడు. ఇటీవల డీజిల్ ట్యాంకర్ కూడా బోల్తా పడగా పెద్ద ప్రమాదం తప్పింది. ఇలా ప్రతీ వారం ఏదో ఒక రకంగా ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. రైల్వే ట్రాక్‌పై డబుల్ రోడ్డు వంతెన ఏర్పాటు చేసినప్పటికీ వంతెన కింద ఉన్న రోడ్డు పెద్ద మలుపు ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు పూర్తిగా కనిపించటం లేదు. అంతే కాకుండా కొత్త ప్రయాణికులకు ఈ రోడ్డు మలుపు కనిపించక పోవటంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాల నివారణకు వంతెనకు రెండు వైపులా మలుపునకు కొంత దూరంలోనే వాహనాలు వేగం తగ్గించుకునేందుకు వీలుగా రేడియం పేయింట్‌తో కూడిన స్పీడ్ బ్రేకర్లతో పాటు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



రైల్వే వంతెన రోడ్డుపై తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మలుపు వద్ద ఎలాంటి సూచిక బోర్డులు, హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో కొత్త ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– అంబల్ల సుదర్శన్,అయిలాపూర్

స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి



కోరుట్ల–అయిలాపూర్ రోడ్డు రైల్వే వంతెన వద్ద ప్రమాదకరంగా ఉంది. వంతెనకు ముందే రెండు వైపులా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే వాహనాలు వేగం తగ్గి ప్రమాదాలను నివార్చి వీలుంటుంది. అధికారులు స్పందించి వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

– రాజు, కిషన్‌రావు పల్లె

భూ భారతితో సమస్యలు పరిష్కారం



పైడిమడుగు రెవెన్యూ సదస్సులో కృష్ణారావు



అల్లీపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

కోరుట్ల రూరల్/మల్లాపూర్: భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని పైడిమడుగులో, మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో కృష్ణారావు పాల్గొని దరఖాస్తుదారులతో మాట్లాడారు.అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత, ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆశిరెడ్డి రాజేశం, కాంగ్రెస్ నాయకులు నేమూరి భూమయ్య, నరేందర్, తిరుపతి,జనార్ధన్,శ్రీనివాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాలరూరల్: రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సందీప్‌రావు, ఆర్‌ఐలు భూమయ్య, శంషోద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తి, డబ్బా గ్రామాల్లో సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహసీల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తహసల్దార్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

రాయికల్: భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తహసీల్దార్ నాగార్జున అన్నారు. సోమవారం మండలంలోని అల్లీపూర్, చింతలూరు గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.

డీఎస్ఆర్ యాప్‌ను తొలగించాలి



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

మల్లాపూర్: పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మండల పంచాయతీ కార్యదర్శులు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో వారు నిరసన తెలిపి ఎంపీడీవో శశికుమార్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు పనివేళలు నిర్ణయించాలని, ఇతర శాఖల పనులు అప్పగించవద్దన్నారు. డీఎస్ఆర్ యాప్ నుంచి భౌతిక హాజరును తొలగించాలని, ఉపాధిహామీ పనుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వంశీ, మురళి, శ్రీనివాస్, నారాయణరెడ్డి, బాలచందర్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: డీఎస్ఆర్ యాప్‌ను తొలగించాలని మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. డీఎస్ఆర్ యాప్‌తో నష్టాలు ఉన్నాయని, వ్యక్తిగత సమాచారం వేరే వాళ్ల చేతిలోకి వెళ్లే ప్రమాదం ఉందని, ముఖ్యంగా మహిళల భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు రామకృష్ణ, మనోజ్, రాజశేఖర్, రవళి, రాణి, సరిత పాల్గొన్నారు.

వికసిత్ భారత్ బీజేపీ లక్ష్యం

ధర్మపురి: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 11 ఏళ్లుగా వికసిత్ భారత్ లక్ష్యంగా బీజేపీ పని చేస్తోందని బీజేపీ నాయకుడు కస్తూరి సత్యం అన్నారు. ధర్మపురి పట్టణంలో సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారత దేశంలో వేగవంతమైన సంస్కరణలతో ముందుకు సాగుతుందని, ప్రపంచంలో 4వ, అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ అవతరించిందని గుర్తు చేసారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, అసెంబ్లీ కోకన్వీనర్ బండారు లక్ష్మణ్ నాయకులు శ్రీనివాస్, రామన్న తదితరులున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాయికల్: ప్రధాని మోదీ ప్రవేశపెడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గాజంగి అశోక్, ఆసరి మల్లేశ్, బన్న సంజీవ్, కూనారపు భూమేశ్, తోపారపు ఆశన్న, రాజేశ్, మచ్చ గంగరాజం పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

మల్లాపూర్ : సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మాదిగ సామాజిక వర్గానికి చెందిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ని రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోవడంతో మరోసారి రుజువైందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి మంత్రిగా సముచిత స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రజాసేవలో మరింతగా రాణిస్తూ అన్నివర్గాల ప్రజల మన్ననలు పొందాలని కోరారు.

ఇద్దరు సీఐలు బదిలీ

జగిత్యాలక్రైం: జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్–1 ఐజీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్‌ను హైదరాబాద్ ఐజీ కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఎస్బీ రామగుండంలో పనిచేస్తున్న పెర్క కరుణాకర్‌ను బదిలీ చేశారు. జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డిని ఐజీ కార్యాలయానికి బదిలీ చేయగా.. చెన్నూరు సీఐ దామెర సుధాకర్‌ను జగిత్యాల రూరల్ సీఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇంటిపై పిడుగు

కథలాపూర్: మండలంలోని బొమ్మెన గ్రామంలో గడ్డం లింగారెడ్డి ఇంటిపై సోమవారం ఉదయం పిడుగు పడింది. ఈ ఘటనలో ఇంటి భాగం పగుళ్లు చూపింది. ఇంట్లోని ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోయినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

అనారోగ్యంతో ఒకరి ఆత్మహత్య

ధర్మపురి: గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ఉదయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని రాజారం గ్రామానికి చెందిన బొల్లి పెద్ద లింగయ్య (55) అనే వ్యక్తి ఆరేళ్లుగా బీపీ, షుగర్, పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఆదివారం రాత్రి పురుగు మందు తాగి ఇంటికి వచ్చాడు. కొద్ది సేపటికి తన భార్యతో విషయం చెప్పగా వెంటనే జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో వైద్యుడి మృతి

జగిత్యాలక్రైం: పట్టణంలోని సంతోష్‌నగర్‌లోని నవీన ఆస్పత్రి వైద్యులు నక్క నారాయణ (58) గుండెపోటుతో సోమవారం హైదరాబాద్‌లో మృతిచెందాడు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణ ఆదివారం హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లారు. చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో మృతిచెందాడు. కాగా, వైద్యుడు గొల్లపల్లి మండలం వెన్గుమట్ల గ్రామానికి చెందిన నారాయణ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గొల్లపల్లి జెడ్పీటీసీగా కూడా పనిచేశారు. ఆయన మృతిపట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మెట్‌పల్లి బీడీ కాలనీలో చోరీ

మెట్‌పల్లి: పట్టణంలోని బీడీ కాలనీలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. బీడీ కాలనీకి చెందిన ఓర్సు అక్షయ్ నాలుగు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి ఖానాపూర్ వెళ్లాడు. సోమవారం తిరిగి వచ్చిన ఆయన ఇంటి వద్దకు వెళ్లేసరికి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దొంగతనం జరిగినట్లు గుర్తించిన అక్షయ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఇంట్లో ఉన్న 1.5 తులాల బంగారు ఆభరణాలు, 21 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాల తనిఖీ

జగిత్యాలక్రైం: ప్రతీ వాహనదారుడు వాహనాల డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని పట్టణ సీఐ వేణుగోపాల్ అన్నారు. పట్టణంలోని ధర్మపురి రోడ్, డిగ్రీ కళాశాల చౌరస్తా, గొల్లపల్లిరోడ్, కొత్త బస్టాండ్ చౌరస్తాతో పాటు పలు ప్రాంతాల్లో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై మల్లేశ్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మల్లాపూర్: మన ఊరు–మన బడి కింద చేపట్టిన పనుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచులు, కాంట్రాక్టర్లు, విద్యా కమిటీ చైర్మన్లు డిమాండ్ చేశారు. సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయం ఎదుట మాజీ సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు, విద్యా కమిటీ చైర్మన్లు తహసీల్దార్ రమేష్‌గౌడ్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత ప్రభుత్వ హయాంలో మన ఊరు–మన బడిలో భాగంగా మాజీ సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు, విద్యా కమిటీ చైర్మన్లు పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. పూర్తయిన పనులకు సంబంధించి చెల్లింపులను ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు, విద్యా కమిటీ చైర్మన్లు రంగు రామాగౌడ్, వనతడుపుల నాగరాజు, సయ్యద్ హైదర్, బిట్ల నరేష్, ఎదులాపురం శంకర్, నారాయణ, అలిశెట్టి రవి, కదుర్క నర్సయ్య, యాదగిరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం అల్లూరి సీతారామరాజు తండా(ఏఎస్‌ఆర్ తండా) శివారులో కల్వర్టు నిర్మాణ విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ కల్వర్టు నిర్మాణ పనులకు పంచాయతీరాజ్ నుంచి రూ.81 లక్షలు నిధులు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు. ప్రతియేటా భారీ వర్షాలకు ఇక్కడి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు చేయకపోవడంతో ఈ వర్షాకాలం కూడా ఇబ్బందులు తప్పేలా లేవని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
అన్వర్, పంచాయితీ రాజ్, ఏఈ, మెట్‌పల్లి, సెల్ నం: 9963468402

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఎమ్మెల్యే కుటుంబానికి పరామర్శ

జగిత్యాల: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మృతి చాలా బాధాకరమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సేవలందిస్తున్న నాయకుడి మరణం ప్రజలకు తీరని లోటని, భగవంతుడు అతని ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

పెగడపల్లి: ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరిపారు. మండలంలోని నంచర్ల రామాలయంలో పూజలు చేసిన అనంతరం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద సోమవారం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. పనిచేసే కార్యకర్తలను గుర్తించడం కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, విష్ణు, కొమురయ్య, రవినాయక్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం బాధాకరం

మల్లాపూర్: మంత్రివర్గ విస్తరణలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి చోటు కల్పించకపోవడం బాధాకరమని మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు తోట సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడన్నారు. మున్నూరుకాపు సామాజిక వర్గాన్ని నుంచి ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ విపక్షాల విమర్శలను తిప్పికొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి దన్నుగా నిలుస్తున్న ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కకపోవడం పట్ల మున్నూరుకాపులు తీవ్ర నిరాశ చెందారన్నారు. చివరి విడతలోనైన ఆది శ్రీనివాస్‌కి మంత్రి పదవిని ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

మైనార్టీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం సరికాదు

కథలాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకపోవడం దారుణమని కథలాపూర్ మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు ఎం.డీ రఫీక్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ముస్లిం, మైనార్టీ నేతలకు ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను సమానంగా చూడాలన్నారు.

ఆలయంలో అన్నపూజ

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామ శివారులోని సహస్ర లింగాల దేవాలయంలో సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో అన్నపూజ కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు అన్నపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నలమాసు గంగాధర్, భక్తులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

మెట్‌పల్లి: మంత్రిగా నియమితులైన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజీత్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పంటను మార్పిడి చేస్తేనే దిగుబడులు

జగిత్యాలఅగ్రికల్చర్/మేడిపల్లి: భూమిలో ఒకే పంట వేయకుండా, పంట మార్పిడి చేస్తేనే అధిక దిగుబడులు సాధ్యమని పొలాస శాస్త్రవేత్తలు డాక్టర్ స్వాతి, బి. శ్రీ లక్ష్మి,మహేష్, సౌజన్య అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని తిప్పన్నపేటలో, మేడిపల్లి మండలం కాచారంలో సోమవారం రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూసారాన్ని పెంచేందుకు సేంద్రియ ఎరువులతో పాటు పచ్చి రొట్ట పైర్లను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఏవోలు వినీల, మంజుల,ఏఈవోలు వ్యవసాయ విద్యార్థినులు రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా రైతుమిత్ర

మెట్‌పల్లి:రైతుమిత్ర కార్యక్రమాన్ని జిల్లాలో మాత్రమే ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు మెట్‌పల్లి ఏడీఏ రమేశ్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో సోమవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం రైతుమిత్ర నిర్వహిస్తామన్నారు. ఇందులో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై పంటల సమస్యలు, పరిష్కారమార్గాలు చూపుతారన్నారు. పంటల యాజమాన్యంలో పాటించాల్సిన మెలుకువలు, చీడపీడలు, విత్తనాల గురించి వివరించారు. శాస్త్రవేత్తలు గోన్యనాయక్, స్వాతి, వ్యవసాయ అధికారులు దీపిక, లావణ్య, యోగిత, రాజకుమార్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

జగిత్యాల: జిల్లాలోని దివ్యాంగులకు ఉపకరణాల మంజూరు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అర్హత గల దివ్యాంగులు tgobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సంక్షేమాధికారి బోనగిరి నరేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులకు ఈనెల 7 నుంచి 18 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఈనెల 30 వరకు రేషన్ బియ్యం పంపిణీ

జగిత్యాలక్రైం: జిల్లాలో రేషన్‌కార్డుదారులందరికీ మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఈనెల 30 వరకు పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు మాసాలకు గాను ప్రతి కార్డుదారులు రేషన్ షాపుల్లో సన్నబియ్యం తీసుకోవాలని సూచించారు.

వ్యవసాయ సమస్యలపై అడిగి తెలుసుకోవాలి

బుగ్గారం: వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకోవచ్చని ఏడీఏ రాంచందర్ అన్నారు. రైతు మిత్ర ఫార్మర్ ఫ్రెండ్ కార్యక్రమంలో భాగంగా పొలాస వ్యవసాయ పరిశోధన స్థానానికి చెందిన శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదిక కార్యాలయంలో సోమవారం ఆయా గ్రామాల రైతులకు వివిధ రకాలైన పంటల సాగుపై, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బలరామ్,రవి వ్యవసాయాధికారి రాజ్‌కుమార్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

దీక్షాపరుల ముడుపుల వేలం

మల్యాల: శ్రీకొండగట్టు ఆంజనేయస్వామి జయంతిని పురస్కరించుకుని దీక్షాపరుల ముడుపుల ద్వారా వచ్చిన బియ్యం, కొబ్బరికాయలు, ఎండు కుడుకలు, మాలలు సోమవారం ఆలయ ఈవో శ్రీకాంత్‌రావు, పర్యవేక్షకులు రాజమౌళి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. కొబ్బరికాయల ద్వారా రూ.81,000, మాలలు రూ.7,05,000, ఎండు కుడుకలు కిలో ఒక్కంటికి రూ.170, బియ్యం కిలో రూ.21 చొప్పున వేలం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు చంద్రశేఖర్, సునీల్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.